జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 21 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 3

# ముగిసిన ఆర్మడ్ రిజర్వు మొబిలైజేషన్

*కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 20,ప్రజాజ్యోతి,*



ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు శిక్షణలో భాగంగా ప్రతీ సంవత్సరం నిర్వహించే వార్షిక మొబిలైసెషన్ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది.కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన డిమొబిలైసెషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మీనారాయణ హాజరయ్యారు,ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తినపుడు వాటిని అదుపు చేయుటకు ముఖ్యంగా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సేవలు వినియోగించుకుంటామన్నారు. ఈ మొబిలైసెషన్ లో భాగంగా సాయుధ బలగాల పోలీసులకు, విధులకు సంబందించిన ఆర్మ్ డ్రిల్, వెపన్ డ్రిల్, పరేడ్ , మాబ్ ఆపరేషన్,వెపన్ ఫైరింగ్ మొదలగు అన్నీ అంశాల్లో 20 రోజుల పాటు శిక్షణ అందించామన్నారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధుల్లో కనబరుస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజనీకాంత్,జానీమియా,శ్రీధర్ రెడ్డి,సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములు

# దర్జాగా భూ కబ్జా..

**పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న అధికారులకు కానరాని వైనం**

**అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రాంగం విఫలం**

**రాత్రికి రాత్రే నిర్మాణాలు**

*జగిత్యాల, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి)*

వడ్డించేవాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చుంటే ఏమిటి అనేది పాత సామెత అధికారులు మనోళ్ళు అయితే ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వాటి జోలికి ఎవరు రారనేది కొత్త సామెత. ప్రస్తుతం జిల్లాలో ఇదే తీరున అక్రమార్కుల భూ దందా సాగుతున్నది.జిల్లాలో ప్రభుత్వ భూ ఆక్రమణల పర్వం జోరుగా సాగుతున్నది.అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రంగా విఫలమైతున్నది అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప అధికారుల నుండి స్పందన లేదు జిల్లాలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది జిల్లాల్లోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే బాగోతం వినిపిస్తుంది. చాలా చోట్ల వీటి వెనకాల కొంతమంది బడా బాబులు ఉండి నడిపిస్తున్నారు గుసగుసలాడుతున్నారు.కొన్ని చోట్ల రెవెన్యూ అధికారుల అండదండలతో భూదంద నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. మునిసిపల్ అప్ గ్రేడ్ అయినచోట్ల జిపి పర్మిషన్లతో ఆక్రమణ తంతును కొనసాగిస్తున్నారు.పాత దస్తావేజులు ఉంటే చాలు అడ్డదారిన విద్యుత్ మీటర్లు ఇంటి నెంబర్ తెచ్చుకొని రూపాయలు కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు. లేఅవుట్లు అనుకోని ఉన్న ప్రభుత్వ భూములను

మిగతా 2 లో...



## కోరుట్ల పట్టణ శివారులోని ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*కోరుట్ల ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి ప్రతినిధి*

కోరుట్ల పట్టణం శివారులోని ప్రభుత్వ భూములను ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలసి పరిశీలించారు.అక్రమ మట్టి తవ్వకాలకు ఉపయోగించిన జెసిబిని ఆ ప్రాంతంలో చూసి దానిని సీజ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని.అక్రమ మట్టి రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకొని గుట్ట ప్రాంతంలో 1254 సర్వే నెంబర్ లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు. కార్యాలయంలోనీ పలు విభాగాలను సందర్శించి పలు రికార్డులు

మిగతా 2 లో...

# మార్చిలోపు ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**

*గోదావరిఖని , ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)*



రామగుండం కార్పొరేషన్ లోని వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ రుసుం వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్,పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించి అపరాధ రుసుం తో సహా ట్రేడ్ లైసెన్స్ రుసుం మొత్తం మార్చి లోపు చెల్లించనట్లయితే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం సదరు వ్యాపారులపై చర్య తీసుకోనున్నట్లు తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి లైసెన్స్ ఫీ కూడా మార్చి 31 లోపు

మిగతా 2 లో...

# బొగ్గు గనులలో వర్క్స్ మెన్ పాత్ర కీలకం

**సౌత్ సెంట్రల్ జోన్ డియంయస్ సుధీర్**

*గోదావరిఖని , ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)*

సింగరేణి బొగ్గు గనులలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేయడంలో వర్క్స్ మెన్ పాత్ర ఎంతో కీలక మైందని సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డి.యం.యస్ సుధీర్ జి.భైసారే ఆన్నారు.గురువారం గోదావరిఖని ఇల్లంద్ క్లబ్ లో వర్కమెన్ ఇన్స్పెక్టర్ల భద్రతా పై అవగాహన

మిగతా 2 లో...



# కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశాన్ని విజయవంతం చేయండి

### బిజెపి సీనియర్ నాయకులు చౌదరి మహేందర్ యాదవ్

*సుల్తానాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )*

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నేడు జరగబోయే పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తల. సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరవుతున్న సందర్భంగా.పట్టభద్రులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# కోరుట్ల పట్టణ శివారులోని ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్





(మొదటి పేజీ తరువాయి...)

రిజిస్టర్లను ఇంటి పన్ను రికార్డులను పరిశీలించారు. 100% ఇంటి పన్ను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఆర్డీవో జీవాకార్ రెడ్డి, ఎమ్మార్వో ఇట్యాల కిషన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమర్ సమద్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలోపు ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి...)

చెల్లించనట్లయితే ఏప్రిల్ 1 నుండి 25 శాతం పెనాల్టీ విధిస్తామని తెలిపారు.కొత్తగా ట్రేడ్ లైసెన్స్ పొందాలనుకున్న వారు,రెన్యువల్ చేసుకోదలచిన వారు https://emunicipal.telangana.gov.in/ వెబ్ సైట్ ద్వారా లేదా మీ సేవా కేంద్రాలలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.గది కొలతలు నమోదు చేసేటప్పుడు ఖచ్చితమైన వివరాలు ఇవ్వాలని,తప్పుడు కొలతలు నమోదు చేసినట్లు తనిఖీలో గుర్తిస్తే 25 రెట్ల పెనాల్టీ విధింకానున్నట్లు హెచ్చరించారు.కొలతల్లో మార్పు అవసరమైనట్లయితే నగర పాలక సంస్థ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని,నగదు చెల్లింపులు లేకుండా ఆన్ లైన్ విధానం లోనే ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించాలని సూచించారు.ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి వచ్చే ఫేక్ కాల్స్ కు స్పందించి మోసపోవద్దని హెచ్చరించారు.ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి పూర్తి వివరాలు కావలసిన వారు నగర పాలక సంస్థ కార్యాలయంలోని పారిశుద్ధ్య విభాగంలో సంబందిత అధికారిని గాని స్వయంగా లేదా ఫోన్ నెం.9966626680 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# దర్జాగా భూ కబ్జా..



(మొదటి పేజీ తరువాయి...)

సైతం చేరపడుతున్న ఈ భూముల్లో రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపట్టడం అక్రమార్కులకు వెన్నె తో పెట్టిన విద్యగా చెప్పుకోవచ్చు.ఇది ఇలా ఉంటే జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి చౌరస్తాలో గల చితకుంట చెరువుకు వెళ్లే మార్గంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డును ఆక్రమణ చేసి రాత్రికి రాత్రి తాత్కాలిక నిర్మాణాలు చేస్తున్నారు. నిర్మాణాలు ఉంటే ఎవరు కూల్చరనే ఉద్దేశంతో ఇక్కడ ఈ ఫార్ములాను ఫాలో అవుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. పలు ఫిర్యాదులు వచ్చిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని స్థానికులు వాపోతున్నారు. అక్రమార్కులకు అధికారులు భయపడుతున్నారా..? లేదా పరోక్షంగా ఆక్రమణలకు దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారా..? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఒక సామాన్య మానవుడు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ కావాలి అంటే పర్మిషన్ కోసం నానా సాకులు చెప్పుకుంటూ అధికారులు తిప్పుకుంటారు. సామాన్య మానవుడికి ఇల్లు కట్టుకోవడానికి త్వరగా దొరకని పర్మిషన్, కానీ ఇలాంటి అక్రమార్కులకు ఎలాంటి పర్మిషన్ అవసరం లేదు.ఒక సామాన్యుడికి దొరకని న్యాయం, అక్రమార్కునికి మాత్రం త్వరగా దొరుకుతుంది. అక్రమాలకు కేరాఫ్ అనేలా తలపిస్తుంది అధికారుల పని తీరు.అవినీతి ఆక్రమణలపై స్థానికంగా పెద్ద చర్చలు జరుగుతున్నప్పటికీ, అధికార యంత్రాంగా నిమ్మకు నీరెత్తినట్లు వివరించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కుల ఆటలు కట్టించడంలో అధికారుల చర్యలు మాత్రం శూన్యం.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి చర్యలు చేపడతారో అనేది వేచి చూడాలి. లేదా అధికారులు వచ్చి మళ్ళీ చూసి వెళ్ళిపోతారా ఏమన్నా చర్యలు తీసుకుంటారా అంటూ జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు మాలాలు సికం భూములు, నాళాలు ఆక్రమణ గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, భావితరాల అవసరాలకు భూముల ను కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

# బొగ్గు గనులలో వర్క్స్ మెన్ పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి...)

సదస్సు నిర్వహించారు.సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డి ఎం ఎస్ (మెకానికల్)సుధీర్ జి.భైసారే,డిడి ఎమ్మెస్ (మైనింగ్) బానోతు వెంకన్న,ఎస్ సి జెడ్ హైదరాబాద్ ఎల్.వి సూర్యనారాయణ,సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్)విశ్వనాద్ బిహేరా, డి ఎం ఎస్ (ఎలక్ట్రికల్), ఎస్ ఎస్ సి జెడ్ హైదరాబాద్, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్,అధికారుల సంఘం కార్యదర్శి,పెద్ది నర్సింహులు హాజరైయి మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గనులలో వివిధ కారణాల వల్ల మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డి.యం.యస్ సుధీర్ జి.భైసారే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.అన్నీ గనులు,డిపార్ట్ మెంట్లలో వివిధ పనులను రక్షణతో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రమాద రహితంగా పని చేయడంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర ఎంతగానో ప్రాముఖ్యమైనదన్నారు.వారికి తగిన శిక్షణను ఇచ్చే ఉదేశ్యంతో ఒక్క రోజు వర్క్ షాఫ్ నిర్వహించినట్లు తెలిపారు.యూనియన్ ప్రతినిధులు వ్యక్తుల సందేహాలను పరిగణలోకి తీసుకొని రక్షణపై రాజి లేకుండా పని చేసి, తగిన చట్టపరమైన జాగ్రత్తలు అమలు చేస్తూ సంబంధిత ప్రదేశాలలో ఎల్లవేళలా పాటించాలని సూచించారు.ఆర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం,అర్జీ1,2,3,భూపాలపల్లి ఏరియాల జనరల్ మేనేజర్స్ అన్ని ఏరియాల రక్షణ అధికారులు,ఏరియా ఇంజనీర్స్,అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్స్,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్,మైనింగ్,మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

*కరీంనగర్ రూరల్,ఫిబ్రవరి 20,ప్రజాజ్యోతి:*

దుర్శేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం రేపింది.గురువారం ఉదయం విద్యార్థులు పాఠశాలకు వచ్చే సరికి వాటిని చూసి భయభ్రాంతులకు గురయ్యారు. బుధవారం రాత్రి స్కూల్ ఆవరణలో ప్రధానోపాధ్యా యుడి గది ముందు పసుపు కుంకుమతో పాటు నిమ్మకాయలను పెట్టి క్షుద్ర పూజలు చేసినట్టు ఆనవాళ్లు ఉన్నాయి.ఎవరో గ్రామానికి చెందిన వారు ఈ ఘటనకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు.పాఠశాలలో పూజలు చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు ఇలాంటి వారిని కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఇందిరా భవన్ లో ముఖ్యా కార్యకర్తలతో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై దిశా నిర్దేశం చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి






**జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి)**

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో మనం ఆశించిన ఫలితాన్ని పొందలేదు కొంత నిరాశ చెందాం.తర్వాత మీ అందరి సూచనలతో సహకారంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవికి రాజకీయాలకు అతీతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసి గెలు పొందడం జరిగింది.పట్టభద్రులు అంటే మేధావులు ఉద్యోగులు ఉపాధ్యాయులు నిరుద్యోగ యువత మేధావులు ప్రాతినిధ్యం వహించే ఎన్నిక పట్టభద్రుల ఎన్నిక.సాధారణ ఎన్నికలు అంటే ఆర్థిక భారంతో ముడిపడి ఉంటుంది కానీ మనం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 42 నియోజక వర్గాల్లో మనం ఓట్లు సంపాదించి మొదటి ప్రాధాన్యత క్రమంలో గెలు పొందడం జరిగింది.నేను 1981వ సంవత్సరంలో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాను ఆనాటి నుండి ఈనాటి వరకు నాలుగు దశాబ్దాల కాలం నుండి ప్రజా సేవలో ఉంటున్నాను.శాసనసభ ఎన్నికలు శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ ఫలితాలు వేరువేరుగా ఉంటుంది ఎవరికైతే 50 శాతం ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే గెలిచినట్టు ప్రకటిస్తారు.దేశ చరిత్రలో శాసనమండలి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు మాత్రమే లెక్కించి గెలిచిన వ్యక్తి నేను మాత్రమే. తర్వాత 2023 శాసనసభ ఎన్నికలలో ఆశించిన ఫలితం రాలేదు మళ్లీ నిజామాబాద్ పార్లమెంట్ నుండి పోటీ చేసిన మనం ఆశించిన ఫలితం రాలేదు నిజామాబాద్ పార్ల మెంట్ ఎన్నిక రాజకీయ పరమైన ఎన్నికల జరగలేదు మతపరమైన ఎన్నికలాగా జరిగింది.శాసనసభ పార్లమెంట్ ఎన్నికలలో దెబ్బ మీద దెబ్బ పడటంతో మల్లి ఇప్పుడున్న శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేయడం కొంతవరకు వయస్సు మరియు ఆర్థికమైన సమస్యల వలన పోటీ చేయడానికి ధైర్యం చాలలేదు.కాబట్టి స్థానాన్ని భర్తీ చేయడానికి పార్టీ మరియు పాపులారిటీ అనేది చాలా ముఖ్యమైనది.పాపులారిటీ నరేందర్ రెడ్డి తో సాధ్యమవుతుంది అని కాంగ్రెస్ పార్టీ అధిష్టా నంభవించి ఎమ్మెల్సీ అభ్యర్థి టికెట్ ఇవ్వడం జరిగింది.మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉం టాడు.గతంలో విద్య కోసం గుం టూరు నెల్లూరు వైపు వెళ్లే వారిమి బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కూడా గుంటూరు వెళ్లి చదివారు. అలాంటి సమయంలో నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందిస్తున్నాడు.ఉత్తర తెలంగాణలో లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అర్హత కల్పించిన అటువంటి ఘనత నరేందర్ రెడ్డిది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మొత్తం ఓటర్లలో 2/3 వంతు నరేందర్ రెడ్డికి తప్పకుండా వస్తుంది.మన ప్రత్యర్థి పార్టీ బిజెపి పార్టీ ఆ పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు మత తత్వ విధానాలు ఉండవచ్చు కానీ అభ్యర్థికి ఎటువంటి సిద్ధాంతాలు లేవు ఆయన ఓ వ్యాపారవేత్త ఒక రియల్ ఎస్టేట్ ఆయన ఓ విద్యావంతుడు కాదు విద్యావంతులను తీర్చిదిద్దలేదు .కాంగ్రెస్ పార్టీ ఒక లౌకిక వాదాలకు సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే పార్టీ ఒక సెక్యులర్ పార్టీ.మన పార్టీ అభ్యర్థికి బిజెపి పార్టీ అభ్యర్థికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది.మన మందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి తన గెలుపు కోసం శాయశక్తుల పని చేయాలి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**జమ్మికుంట, ఫిబ్రవరి 20,( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు . విలాసాగర్ గ్రామంలో రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ, రాధాకృష్ణ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు అండగా ఉండాలని ఆ మాతృమూర్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో వారికి వారి కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న ఎండి సలీం భాష మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం ఎగ్గని శ్రీనివాస్ రాకేష్ ఉమ్మడి సందీప్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జూడో సంఘంలో జిల్లా వాసులకు చోటు

### ఉపాధ్యాక్షులుగా సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా మహేందర్

### అభినందించిన పలు క్రీడా సంఘాలు




**సుల్తానాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని హోటల్ మైత్రిలో బుదవారం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యాక్షులుగా పెద్దపల్లి జిల్లా జూడో సంఘం అధ్యక్షులు మాటేటీ సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎన్ పరమేశ్వర్ ప్రకటించారు. గత నాలుగేళ్ళుగా జిల్లాలో జూడో క్రీడను విస్తృత పరచడమే కాకుండా 2023 సంవత్సరంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ వేదికగా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సౌజన్యంతో అట్టహాసంగా 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ జూడో చాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్, మహేందర్‌లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జూడో సంఘం బాద్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వేదికగా మెగా జూడో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ జూడో సంఘం చైర్మన్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండ రాజ్ కుమార్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, పెద్దపల్లి జిల్లా డీవైఎస్ఓ సురేశ్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం భాద్యులు నందెల్లి మహిపాల్, తుమ్మల రమేశ్ రెడ్డి, నాగిరెడ్డి సిద్దారెడ్డి, మహ్మద్ కరీం, సీహెచ్ సంపత్ రావు, గిన్నె లక్ష్మణ్, బసరవేణి లక్ష్మణ్, పెటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేశ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, గాజుల రాజమల్లు, దూడం రమేశ్, పారుపల్లి వెంకట ఉమాపతి, తదితరులు అభినందించారు

## రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా NSV శిబిరం

**రాయికల్,ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి**

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో కుటుంబ నియంత్రణ కోసం మెగా ఎన్ ఎస్ వీ ( నాన్ స్కాల్పల్ వాసెక్టమీ ) చికిత్స శిభిరాన్ని గురువారం నిర్వహించారు...జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి మరియు ఒడ్డెలింగాపూర్ డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లో యాకుబ్ పాషా 41 మందికి శస్త్ర చికిత్స చేశారు.



# తెలంగాణ శ్రీనివాసులు సేవా సంస్థ వారిచే... పదో తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ

**సోల్జర్ కి గన్ను ఎంత ముఖ్యమో, విద్యార్థికి పెన్ను అంత ముఖ్యం**






**జగిత్యాల,ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి)**

10వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి, ఆశీర్వాదం ఇస్తూ "శ్రీ బాసర సరస్వతి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన పెన్నులను" మహారాజ్ గత 10 సంవత్సరాలుగా ఉచితముగా అందిస్తున్నారు.అలాగే ఈ సంవత్సరం కూడా 2.5 లక్షల విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారు, వారందరికీ ఫిబ్రవరి 2025 లోపున పెన్నులు అందచేయాలని సంకల్పించారు. ఈ సంకల్పం లో భాగంగా ఇంతటి పుణ్య దైవకార్యంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థకు పాలుపంచుకునే అవకాశం ఇవ్వమని కోరగా గురువు శ్రీనివాసుల సేవా సంస్థ ను అభినందిస్తూ, భగవానుగ్రహం మీకు ఎల్లపుడు ఉంటుంది అని ఆశీర్వదిస్తూ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ జగిత్యాల జిల్లా శ్రీనివాసుల స్వచ్ఛంద సంస్థ ద్వారా చిలుకూరి బాలాజీ దేవాలయం లో వసంత పంచమి రోజు పూజించిన పెన్నులను ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదివే విద్యార్థుల కోసం ఈ పూజించిన పెన్నులను విద్యార్థిని విద్యార్థులకు శ్రీనివాసుల స్వచ్ఛంద సేవా సంస్థ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, భోగ శ్రీనివాస్, చింత శ్రీనివాస్, ఇతర శ్రీనివాస నామధేయులు, స్కూల్ హెడ్మాస్టర్ సహ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.